క్లుప్తంగా

విద్యార్థులు కష్టపడి చదవాలి



సమావేశంలో హెచ్‌ఎం, డీసీసీబీ వైస్ చైర్మన్

సంగారెడ్డి టౌన్: విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయిలో స్థిరపడాలని డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం అన్నారు. శనివారం సంగారెడ్డి మండలం కలబ్ గుర్ శివారులో సరస్వతి శిశు మందిర్‌లో నిర్వహించిన గోల్డెన్ జూబ్లీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సరస్వతి శిశుమందిర్‌లో చదివిన ఎంతో మంది ఉన్నత ఉద్యోగాల్లో రాణిస్తున్నారని కొనియాడారు. తమ ఫౌండేషన్ తరపున పాఠశాలకు సాయం అందిస్తామన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. కార్యక్రమంలో బీజేపీ సంగారెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జ్ దేశ్ పాండే, హెచ్‌ఎం నరసింహ గౌడ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న సంజీవరెడ్డి

నారాయణఖేడ్: కంగ్టి హనుమాన్ ఆలయంలో ఈనెల 18 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్న గురుదివ్యదర్శనం, సద్గురు యల్లాలింగేశ్వర జీవనచరిత్ర కార్యక్రమాల వాల్‌పోస్టర్‌ను టీపీసీసీ సభ్యుడు డా.సంజీవరెడ్డి శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ



స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కౌసర్

జహీరాబాద్ టౌన్: ముస్లిం మైనార్టీలు చదువులో రాణించాలని కార్వాన్ ఎంఐఎం ఎమ్మెల్యే కౌసర్ మైనోద్దీన్ అన్నారు. పట్టణంలోని ఖసాబ్ వీధిలోని ఉర్దూ మీడియం విద్యార్థులకు శనివారం ఎంఐఎం ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింల అభ్యున్నతికి ఎంఐఎం అధినేత, ఎంపీ ఓవైసీ కృషి చేస్తున్నారని అన్నారు. విద్యార్థులు మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకుని పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఐఎం పట్టణ అధ్యక్షుడు అత్తర్ అహ్మద్, నాయకులు షేక్ రఫీ, మోహినోద్దీన్ ఫెరీ, ఇమ్రాన్, కలీమ్, అమీర్. హెచ్‌ఎం.సిరాజోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

గణనాధునికి భక్తుల పూజలు



ఆలయ ఆవరణంలో ప్రదక్షిణలు చేస్తున్న భక్తులు.

పటాన్‌చెరుటౌన్: మండలంలోని రుద్రారం గణేష్ గడ్డ ఆలయంలో శనివారం సంకటహర చతుర్థి సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారిని దర్శించుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అర్చకులు సంతోషి జోషి, జగదీశ్వర్, స్వామి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఏర్పాట్లను ఆలయ ఈఓ మోహన్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్లు మల్లికార్జున్, ఈశ్వర్ పరిశీలించారు.

దుర్గా భవానీ అలంకరణలో అమ్మవారు



సంగారెడ్డి టౌన్: సంగారెడ్డి మండలంలోని ఇస్మాయిల్ ఖాన్ పేట గ్రామంలో సప్తా ప్రాకారయుత దుర్గా భవానీ క్షేత్రంలో 22వ వార్షికోత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ ధర్మాధికారి కమలంపేట రాధాకృష్ణమూర్తి శర్మ ఆధ్వర్యంలో గణపతి పూజతో కార్యక్రమం ప్రారంభించారు. వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వెంకటాచల క్షేత్రంలో పూజలు

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): మండలంలోని వెంకటాపూర్ శివారు వెంకటాచల క్షేత్రంలో శనివారం ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం స్వామివారికి అభిషేకం, పూజలు నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల, సదాశివపేట పట్టణ ప్రజలు స్వామివారిని దర్శించుకొని మొక్కులను చెల్లించుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ చిల్వేరి వెంకటేశం, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

పలుగు పోచమ్మ.. చల్లగా చూడమ్మ

ఈ నెల 16 నుంచి బ్రహ్మోత్సవాలు

- ఐదు రోజులపాటు నిర్వహణ
- షేర్‌ఖాన్‌పల్లిలో కొలువుదీరిన అమ్మవారు



బోనాలతో భక్తులు(ఫైల్), (ఇన్‌సెట్‌లో) అమ్మవారు

హత్నూర(సంగారెడ్డి): చుట్టూ పచ్చని చెట్లు, పక్షుల కిలకిల రావాల మధ్య ఆహ్లాదకర వాతావరణంలో.. పలుగు గుట్టపై వెలిసిన నల్ల పోచమ్మ ఆలయం బ్రహ్మోత్సవాలకు సిద్ధమైంది. భక్తులకు కొంగు బంగారంగా కొనియాడబడుతున్న ఈ ఆలయం ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లుతోంది. మండలంలోని షేర్ఖాన్ పల్లి శివారులో కొలువైన అమ్మవారిని దర్శించుకునేందుకు ఇతర జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వస్తున్నారు. హైదరాబాద్ పట్టణానికి అతి సమీపంలో ఉండడంతో పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారి దర్శనం కోసం వస్తుండడంతో అనతి కాలంలోనే ప్రాముఖ్యత సంతరించుకుంది. ఆలయాన్ని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధీనంలోకి తీసుకురావడంతో ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

20 వరకు జాతర

ఈ నెల 16న అమ్మవారికి పూజా కార్యక్రమాలు, 17న అగ్నిగుండాలు, బోనాలు, 18, 19న బండ్ల ఊరేగింపు, 20న బ్రహ్మోత్సవాల ముగింపు నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ తెలిపారు. ఆది, గురువారాలతో పాటు ఇతర రోజుల్లో కూడా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో వస్తూ మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు నీటి సౌకర్యం, రేకుల షెడ్లు ఏర్పాటు చేశారు. పటాన్ చెరు, జిన్నారం, నర్సాపూర్ నుంచి బస్సు సౌకర్యం కూడా కల్పించారు. ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇటీవల నూతన పాలకమండని ఏర్పాటు చేశారు. చైర్మన్‌గా సుదర్శన్ గౌడ్, ఉపాధ్యక్షుడిగా మధుసూదన్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులుగా తలారి నర్సింలు, గొల్ల పోచమ్మ, సునీత, సురేష్, శ్రీకాంత్‌ను నియమించారు. ఎమ్మెల్యే మదన్ రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీత లక్ష్మారెడ్డి సహకారంతో ఈఓ శశిధర్ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సైతం ఆలయాభివృద్ధికి సహకారం అందించారు.

భక్తులు సహకరించాలి



ఈ నెల16 నుంచి 20 వరకు జరిగే బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం. ఉత్సవాల నిర్వహణకు భక్తులు సహకరించాలి.
– శశిధర్, ఆలయ ఈఓ

ఏర్పాట్లు పూర్తి



ఐదు రోజుల పాటు జరిగే బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు చేస్తున్నాం. భక్తులు పెద్ద సంఖ్యలో రానుండడంతో అందుకు తగినట్లుగా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నాం.
– సుదర్శన్ గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్

సమానత్వంతోనే మహిళాభివృద్ధి



వేడుకలు జరుపుకుంటున్న మహిళలు



మాట్లాడుతున్న మాణిక్యం

నారాయణఖేడ్: సమానత్వంతోనే మహిళల అభివృద్ధి సాధ్యమని సీఐటీయూ జిల్లా మాజీ అధ్యక్షుడు అతిమేల మాణిక్యం అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఖేడ్ షెట్కార్ ఫంక్షన్‌హాల్‌లో శనివారం నిర్వహించిన మహిళా సదస్సులో పాల్గొని మాట్లాడారు. మహిళల హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ల సంఘం డివిజన్ అధ్యక్షురాలు నాగేశ్వరి, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు అశోక్, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొటారి నర్సింహులు, ఆయా సంఘాల నాయకులు చిరంజీవి, ప్రశాంతి, వీణకుమారి, అనురాధ, సుశీల, శాంతమ్మ, యాదమ్మ పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

సదాశివపేట(సంగారెడ్డి): మహిళలు రాజకీయ విద్య, ఉద్యోగ వ్యాపార రంగాల్లో రాణించాలని ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు పులిమామిడి రాజు పేర్కొన్నారు. మహిళా దినోత్స వారోత్సవా భాగంగా శనివారం పట్టణంలోని 12వ వార్డులో మహిళలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్, కృష్ణారెడ్డి, సమాఖ్య మహిళలు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన



ధ్వజస్తంభానికి పూజలు చేస్తున్న భక్తులు

రాయికోడ్(అందోల్): మండల కేంద్రం రాయికోడ్‌లోని రుక్మిణి పాండురంగ ఆలయంలో శనివారం ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఆలయంలో రుక్మిణిపాండురంగ దేవతామూర్తులకు అభిషేకం చేసి, పుణ్యవచనం, గణపతి హోమం, ధ్వజస్తంభానికి అభిషేకం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి వేడుకల్లో పాల్గొని, ప్రత్యేక పూజలు చేశారు. భక్తుల పాండురంగ నామస్మరణ మధ్య ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠించారు. అనంతరం అన్నదానం, తీర్థప్రసాదాలను అందించారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

మహిళలకు ఉచిత శిక్షణ

పటాన్‌చెరు: స్పోకెన్ ఇంగ్లిష్, కంప్యూటర్ కోర్స్, కుట్టు మిషన్‌పై మహిళలకు ఉచిత శిక్షణ అందించనున్నట్లు ఆర్జిన్ హై స్కూల్ ప్రిన్సిపాల్ అర్చన ప్రమోద్ తెలిపారు. శనివారం హై స్కూల్‌లో మహిళా దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా నిర్వహించిన పోటీల్లో ప్రతిభ చూపినవారికి బహుమతులు అందజేశారు. ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు చేయూత అందించేందుకు ఏప్రిల్‌లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న మహిళలు 8985550879 నంబర్‌లో సంప్రదించాలన్నారు.



కార్యక్రమానికి హాజరైన మహిళలు

సంక్షిప్త వార్తలు

◆ ఆర్థిక సాయం

జిన్నారం(పటాన్‌చెరు): గుమ్మడిదల గ్రామానికి చెందిన దుర్గేశ్ కుమార్తె వివాహానికి చిట్కుల్ సర్పంచ్ నీలం మధు రూ. 5వేల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా దుర్గేశ్ కుటుంబ సభ్యులు మధుకు కృతజ్ఞతలు తెలిపారు.

◆ ఆలయంలో భక్తుల సందడి

న్యాల్‌కల్(జహీరాబాద్): మండలంలోని రేజింతల్ స్వయంభూ సిద్ధివినాయక ఆలయంలో శనివారం భక్తుల సందడి నెలకొంది. సంకష్టహర చతుర్థిని పురస్కరించుకొని భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. శుక్రవారం అర్ధరాత్రి నుంచే ఆలయానికి భక్తుల రాక ప్రారంభమైంది. కర్ణాటక, మహారాష్ట్రాలకు చెందిన భక్తులు తరలి వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ ట్రస్టు సభ్యులు ఏర్పాట్లు చేశారు.

◆ సన్మానం

రాయికోడ్(అందోల్): అందోల్ నియోజకవర్గ కురుమ సంఘం ఉపాధ్యక్షుడిగా నియామకమైన నాగభూషణంను న్యాల్‌కల్ మండలం రాఘవపూర్ గ్రామ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు మహమ్మద్, నాయకులు శనివారం కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా గొల్లకురుమల అభివృద్ధికి కృషి చేస్తానని నాగభూషణం తెలిపారు. కార్యక్రమంలో సుధాకర్‌రెడ్డి, వెంకట్రావు, సంగమేశ్వర్, బి.విఠల్, ఎస్.అశోక్, ఎస్.సంజు తదితరులు ఉన్నారు.

◆ బాధితుడికి పరామర్శ

నారాయణఖేడ్: ఖేడ్ మండలం ర్యాకల్‌కు చెందిన రాంచెందర్‌గౌడ్ ఇటీవల గుండె శస్త్రచికిత్స చేసుకొని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న కేంద్ర ఆహార సంస్థ డైరెక్టర్ విగ్రాం శ్రీనివాస్‌గౌడ్ శనివారం ఆయనను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయనతో కల్లు గీతకార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అంజాగౌడ్ తదితరులు ఉన్నారు.

◆ 13 నుంచి కంటివెలుగు

సదాశివపేట(సంగారెడ్డి): పట్టణంలోని 20వ వార్డులో సోమవారం నుంచి కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించనున్నట్లు కౌన్సిలర్ ఆకుల శివకుమార్ తెలిపారు. 17 వరకు శిబిరం ఉంటుందని, వార్డు ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

◆ డ్రంకెన్ డ్రైవ్

ఝరాసంగం(జహీరాబాద్): మద్యం తాగి వాహనాలు నడుపొద్దని ఎస్‌ఐ రాజేందర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని కృష్ణాపూర్ చౌరస్తాలో శనివారం డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించారు. మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని, వాహనం నడిపే సమయంఓ విధిగా డ్రైవింగ్ లైసెన్సు ఉంచుకోవాలన్నారు. ప్రతీ ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించి, రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు.

◆ బెల్ట్ షాపు నిర్వహిస్తే జరిమానా

కొండాపూర్(సంగారెడ్డి): మండలంలోని గొల్లపల్లిలో బెల్ట్ షాపులను నిషేధిస్తున్నట్లు గ్రామ సమైఖ్య మహిళా సంఘం సభ్యులు, పంచాయతీ సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. యువకుల మద్యానికి బానిసై ప్రాణాలు కోల్పోతున్నారని ఆగ్రహించారు. మరోసారి ఇలాంటి ఘటనలు జరగకుండా ఉండాలంటే గ్రామంలో బెల్ట్ షాపులు ఉండొద్దని తీర్మానించారు. గ్రామంలో బెల్ట్ షాపు నిర్వహిస్తే రూ.50 వేల జరిమానా విధించనున్నట్లు వారు తెలిపారు.



యజ్ఞం నిర్వహిస్తున్న దృశ్యం

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

జోగిపేట(అందోల్): జోగిపేట హౌసింగ్ బోర్డు కాలనీ గరుడ ఆంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రలేవనం, దేవ యజ్ఞం, హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వార్డు కౌన్సిలర్ ధనలక్ష్మి అనీల్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు కాశ లక్ష్మీ నారాయణ, ఈశ్వరయ్య, భూమయ్య, రామకృష్ణారెడ్డి, పెరుమాళ్లు, బాలకృష్ణ, వెంకటేశం, సంక్షేమ సంఘం అధ్యక్షుడు గాజుల పవన్‌కుమార్ పాల్గొన్నారు.

ఐద్వా కార్యవర్గం ఎన్నిక



పూలమ్మ



శ్వేత

జహీరాబాద్ టౌన్: అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జహీరాబాద్ అధ్యక్షురాలుగా పూలమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం జరిగిన ఐద్వా విస్తృత స్థాయి సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా శ్వేత, ఉపాధ్యక్షులుగా లలిత, షహేదబేగం, అనురాధ, సహాయ కార్యదర్శులుగా మీనాకుమారి, ఎస్తేర్ రాణి, లలితారెడ్డి, పూజ, సభ్యులుగా చంద్రకళ, సరోజ, భారతి, యశోద, రాణి, మాధవి, సావిత్రిని ఎన్నుకున్నారు.

హైమాస్ట్ లైట్లు ప్రారంభం

నారాయణఖేడ్: ఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని 6, 11 వార్డుల్లో రూ.4లక్షలతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను శుక్రవారం రాత్రి మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ ఆనంద్ స్వరూప్ షెట్కార్ ప్రారంభించారు. అనంతరం ఆయా వార్డుల్లో పర్యటించి ఆయన స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఆయనతో సద్దాం, విక్రమ్‌లాల్, సునీల్‌లాల్ పాల్గొన్నారు.

అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు



భరత్‌ను అరెస్టు చేస్తున్న పోలీసులు

రామచంద్రాపురం(పటాన్‌చెరు): అక్రమ అరెస్టులతో ఉద్యమాలను అణచివేయలేరని తెల్లాపూర్ స్వతంత్ర కౌన్సిలర్ కొల్లూరి భరత్ అన్నారు. శనివారం అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి వస్తున్న ప్రజాప్రతినిధులకు వినతిపత్రం ఇచ్చేందుకు సిద్ధమైన తనను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేశారని తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజల కోసం ప్రభుత్వ ఆస్పత్రిని నిర్మించాలని డిమాండ్ చేస్తే తనను పోలీసులతో అరెస్ట్ చేయించారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కేటాయించిన స్థలంలో మున్సిపాలిటీ భవనం బదులు పేదలకు ఉపయోగపడే ప్రభుత్వ ఆస్పత్రిని నిర్మించాలని కోరడం తప్పా అని ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై నిరంతరం ఉద్యమిస్తానని, ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ఉందన్నారు.

ఆలయాల అభివృద్ధికి సహకరిస్తా

పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి



ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

జిన్నారం(పటాన్‌చెరు): గ్రామాల్లో ఆలయాల నిర్మాణాలకు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. గుమ్మడిదల మండలం కానుకుంట గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ముత్యాలమ్మ తల్లి ఆలయ పనులకు శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో పురాతన ఆలయాలను అభివృద్ధి చేసేందుకు నిధులు కేటాయిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రవీణ, జెడ్పీటీసీ సభ్యుడు కుమార్‌గౌడ్, నాయకులు హుస్సేన్, గోవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఇటీవల గుండె ఆపరేషన్ చేయించుకున్న బీఆర్‌ఎస్ నేత ముద్రికాచారిని పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్



సిబ్బందితో శుభ్రం చేయిస్తున్న కార్పొరేటర్ కుమార్

పటాన్‌చెరు టౌన్: డివిజన్‌లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ అన్నారు. శనివారం శ్రీరామ్ నగర్ కాలనీలో పర్యటించి, కాలనీ వాసులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కాలనీలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని స్థానికులు ఆయనకు చెప్పడంతో వెంటనే జీహెచ్‌ఎంసీ నుంచిడిసెల్టింగ్, ఎయిర్ టెక్ యంత్రాలను తెప్పించి సిబ్బందితో మ్యాన్‌హోల్స్‌ను శుభ్రం చేయించారు. అనంతరం గౌతమ్ నగర్ కాలనీలో పర్యటించి రూ.65 లక్షల వ్యయంతో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. పనులు నాణ్యతతో చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ప్రశాంతత



క్రీడాకారులతో ఎస్‌ఐ, నిర్వాహకులు

కోహీర్(జహీరాబాద్): ఆరోగ్య పరిరక్షణ, మానసిక ప్రశాంతతకు క్రీడలు దోహదం చేస్తాయని ఎస్‌ఐ సురేష్ అన్నారు. పట్టణంలోని మెథడిస్ట్ చర్చి ఆవరణలో నిర్వహిస్తున్న 15వ జాతీయ స్థాయి మెగా వాలీబాల్ టోర్నీని శనివారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత టోర్నీలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నిర్వాహకులు సందీప్ మాట్లాడుతూ టోర్నీలో 10 జట్లు పాల్గొంటున్నాయని, విజేతకు రూ.55,555లు కప్పు, రన్నర్ టీంకు రూ.33,333లు, మూడో జట్టుకు రూ.22,222లు అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సుభాష్‌రెడ్డి, ఎస్‌కె.జావెద్, ఉమర్ అహ్మద్, కలీమ్, ఇఫ్తెకార్, శ్రీకాంత్‌రెడ్డి, అజహర్, ప్రశాంత్, ప్రకాష్, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను అధికారంలోకి తేవడమే లక్ష్యం

టీపీసీసీ కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి



కండువా కప్పి ఆహ్వానిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

జిన్నారం(పటాన్‌చెరు): కాంగ్రెస్‌ను అధికారంలోనికి తీసుకువచ్చే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని టీపీసీసీ కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మండలంలోని కొడకంచి గ్రామంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వడ్డె కృష్ణతో కలిసి కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం గ్రామకమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయా పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరిన వారికి కండువాకప్పి ఆహ్వానించారు. పార్టీ బలోపేతానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రవీందర్‌గౌడ్, మండల అధ్యక్షుడు వడ్డె కృష్ణ, నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, గంగు రమేశ్, సత్యనారాయణ, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

రాజయ్యపై చర్య తీసుకోవాలి

సీపీఐ పట్టణ కార్యదర్శి పి.వినోద



మాట్లాడుతున్న వినోద

సదాశివపేట(సంగారెడ్డి): మహిళా ప్రజాప్రతినిధిని లైంగిక వేధించిన స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే రాజయ్యను వెంటనే పదవి నుంచి తొలగించాలని సీపీఐ పట్టణ కార్యదర్శి పి.వినోద డిమాండ్ చేశారు. శనివారం విలేకర్లతో మాట్లాడారు. మహిళలను వేధించినట్లు గతంలో రాజయ్యపై కేసులు నమోదయ్యాయని, అయినా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం సిగ్గుచేటన్నారు. మహిళలను గౌరవించాల్సిన ఎమ్మెల్యే ఇలా వేధింపులకు పాల్పడడం హేయమైన చర్యగా భావిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మరియమ్మ, రమేష్, గౌసోద్దిన్, బిపాషా తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలికి చికిత్స



వృద్ధురాలిని ఆస్పత్రికి తరలిస్తున్న దృశ్యం

నారాయణఖేడ్: ఖేడ్ పట్టణం బసవేశ్వరచౌక్ వద్ద నాలుగురోజులుగా ఉంటున్న వృద్ధురాలిని మున్సిపల్ చైర్‌పర్సన్ రుబీనా నజీబ్ చేరదీశారు. వృద్ధురాలిపై దినపత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన రుబీనా శనివారం శానిటరీ అధికారి శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది సహకారంతో వృద్ధురాలిని ఖేడ్ ప్రభుత్వాస్పత్రిలో చేర్పించి, వైద్య చికిత్సలు అందించారు. ఆమె వివరాల కోసం ఆరా తీయగా కర్ణాటకలోని దేశ్‌ముఖ్‌వడగామగా గుర్తించి, కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.

బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం

జహీరాబాద్: ఎమ్మెల్సీ కవితపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై బీఆర్‌ఎస్ నాయకులు నిరసన తెలిపారు. శనివారం జహీరాబాద్ పట్టణంలో బండి సంజయ్ దిష్టిబొమ్మను ఊరేగించి, 65వ జాతీయ రహదారిపై దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. నాయకులు మొహియొద్దీన్, యాకూబ్, శ్రీకాంత్‌రెడ్డి, మంజుల, రవికిరణ్, ముత్యాల చందు, నామ రవికిరణ్, బండి మోహన్, నారాయణరెడ్డి, జహంగీర్, మహ్మదలీ, బాబీ, అరుణ్, జలీల్, చంద్రయ్య, జకీర్, సిరాజ్, సత్యం, నరేష్‌రెడ్డి, కరీం, గణేష్, రవీందర్, డేవిడ్, లక్ష్మీకాంత్, ఉపేందర్, రాకేష్, రవి పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

జోగిపేట(అందోల్): ఎమ్మెల్సీ కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్‌పై చర్యలు తీసుకోవాలని జోగిపేట బీఆర్‌ఎస్ నాయకులు డిమాండ్‌చేశారు. జాతీయ రహదారిపై బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం చేశారు. బండి సంజయ్‌కు, బీజేపీ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ ఎం.జగన్మోహన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మల్లయ్య మాట్లాడుతూ బండి సంజయ్ బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బాలయ్య, ఎత్తిపోతల పథకం చైర్మన్ లింగాగౌడ్, వైస్ చైర్మన్ ప్రవీణ్, వైస్ ఎంపీపీ మహేశ్వర్‌రెడ్డి, కౌన్సిలర్‌లు భాగ్యలక్ష్మి, నాగరాజు, దుర్గేష్, చందర్, మాజీ ఎఎంసీ చైర్మన్ డీబీ.నాగభూషణం, నాయకులు శ్రీనివాస్, శంకర్‌యాదవ్, గోపాల్, మహేష్ యాదవ్‌తో పాటు తదితరులు ఉన్నారు. బండి సంజయ్‌పై చర్య తీసుకోవాలని బీఆర్‌ఎస్ నాయకులు జోగిపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదులు చేశారు. మున్సిపల్ చైర్మన్ మల్లయ్య ఆధ్వర్యంలో 2వ వార్డు కౌన్సిలర్ పిట్ల భాగ్యలక్ష్మి లక్ష్మణ్ ఫిర్యాదు చేయగా, అసమ్మతి కౌన్సిలర్‌లు సైతం భాగ్యలక్ష్మితోనే ఎస్‌ఐకి ఫిర్యాదు చేయించారు.

మునిపల్లి(అందోల్): బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సంజయ్‌పై చర్యలు తీసుకోవాలని ఎంపీపీ శైలజ, జెడ్పీటీసీ మీనాక్షి కోరారు. శనివారం బుదేరా ఎస్‌ఐ రాజశేఖర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మక్తక్యాసారం ఎంపీటీసీ లక్ష్మి, చీలపల్లి సర్పంచ్ వీరన్న పాటిల్, సర్పంచ్‌లు బిందు, కీర్తి కుమారి, తదితరులు పాల్గొన్నారు.



జహీరాబాద్: సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



జోగిపేట: పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు